క్లుప్తంగా

నూతన కమిటీ ఎన్నిక

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని గాంధీనగర్ కాలనీ కాంగ్రెస్ పార్టీ కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మెంట నర్సింహ, ఉపాధ్యక్షుడిగా కూరెళ్ల శ్రీరాములు, పల్లె నర్సింహ, ప్రధాన కార్యదర్శి చెడిపల్లి ఆదిత్య, కార్యదర్శిగా మేడె నవీన్, సహాయ కార్యదర్శిగా రాంపాక పరశురాములు, కోశాధికారిగా మెంట స్వామి, ప్రచార కార్యదర్శిగా కూరెళ్ల కృష్ణ, గౌరవ అధ్యక్షులుగా కూరెళ్ల అవిలయ్య, కూరెళ్ల నర్సింహ, కూరెళ్ల అంజయ్య, మేడి అచ్యుత్, గౌరవ సలహాదారులుగా మెంట పక్కీర్, కూరెళ్ల పక్కీర్, వస్తుప్పుల కృష్ణ, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం బీఆర్ఎస్ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మెంట నగేష్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో మందుల సురేష్, మెంట సురేష్, సుంకిశాల అనిల్, కూరెళ్ల నగేష్, యాదగిరి, భాస్కర్, రాజు, కృష్ణ పాల్గొన్నారు.

నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం



ప్రమాణస్వీకారం చేస్తున్న కమిటీ సభ్యులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీ సత్యదేవ సహిత అయ్యప్పస్వామి దేవాలయ నూతన కమిటీ ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో వ్యవస్థాపక అధ్యక్షుడు బొబ్బిళ్ల మురళి, అధ్యక్షుడు కాంసెట్టి భాస్కర్, ప్రధానకార్యదర్శిగా చింతల సాయిలు, కోశాధికారి అంతటి రాము, ఉపాధ్యక్షులు తూర్పాటి శంకర్, తాడూరి పరమేష్, ఇతర సభ్యులతో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కుంకుమార్చన పూజలు

రామన్నపేట : మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశవస్వామి దేవాలయంలో శుక్రవారం కుంకుమార్చన పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో చైర్మన్ లవనం ఉపేందర్, శీల నాగభూషణం, యశ్వంత్, వెంకటేశం, చారి, కె. ఇంద్రారెడ్డి, నరేందర్‌రావు, కిరణ్, ప్రియాంక, హిందు, అనిత పాల్గొన్నారు.

అంక్షింతల ఊరేగింపు

చౌటుప్పల్ : మండలంలోని పంతంగి గ్రామానికి వచ్చిన అయోధ్య శ్రీరాముడి అంక్షింతల కలశాలను శుక్రవారం డప్పుల చప్పుల మధ్య ఊరేగింపి చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి, సర్పంచ్ బాతరాజు సత్యం, ఎంపీటీసీ బోయ ఇందిరసంజీవ, బాతరాజు సాయిలు, గుమ్మి వెంకటరెడ్డి, మాదగోని నరహరి, ఉపసర్పంచ్ బోయ లింగస్వామి, జాజుల అంజయ్య, దూడల భిక్షం పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: అయోధ్య రామ మందిరం అక్షింతల కలశం, కరపత్రాలతో సంస్థాన్‌నారాయణపురం, జనగాం, పుట్టపాక గ్రామాల్లో శుక్రవారం ఊరేగింపు చేశారు. కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

మల్కాపూర్ మాజీ సర్పంచ్ గోనె ప్రకాశ్ మృతి

తుర్కపల్లి: మండలంలోని మల్కాపూర్ గ్రామ మాజీ సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గోనే ప్రకాశ్ (68) శుక్రవారం గుండె పోటుతో మృతి చెందాడు. ప్రకాశ్ మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, సీపీఆర్‌ఓ బోరెడ్డి అయోధ్యరెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ బబ్బూరి రవీంద్రనాథ్‌గౌడ్, సర్పంచ్‌లు అమల బాలక్రిష్ణ, సురేశ్‌నాయక్, జ్యోతిభాస్కర్ నాయక్ సంతాపం వ్యక్తం చేశారు.

మంత్రులను కలిసిన ఎమ్మెల్యే అనిల్‌కుమార్ రెడ్డి

భువనగిరి : ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి శుక్రవారం రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, రాష్ట్ర వ్యవసాయ, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును హైదరాబాద్‌లో కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందజేశారు. భువనగిరిలో పర్యటించాలని కోరారు.

ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని వినతి

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని బిక్కేరు వాగు వెంట ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జా చేసి సాగు చేస్తున్నా రని ఆరోపిస్తూ ఆ ప్రాంత రైతులు బోడ బా బురావు, ఆనందం, పి.నర్సింహ చా రి శుక్రవా రం కలెక్టరేట్‌లో వినతిపత్రం అంద జేశా రు. ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని పరిరక్షించి పెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరారు.

పెద్దకందుకూరులో విషాదం

యాదగిరిగుట్ట రూరల్: యాదగిరిగుట్ట మండలం పెద్దకందుకూరు గ్రామానికి చెందిన యువకుడు హైదరాబాద్‌లో ఆత్మహత్య చేసుకోవడంతో అతడి స్వగ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పెద్దకందుకూరుకు చెందిన ముప్పిడి నరేష్ గౌడ్ (30) హైదరాబాద్‌లోని మెట్రో రైల్‌లో విధులు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం మధ్యాహ్న సమయంలో తను ఉంటున్న నాగోల్ ప్రాంతంలోని ఇంట్లో చీర సహాయంతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని కుటుంబ సభ్యులు తెలిపారు. నరేష్‌కు ఏడాది క్రితమే వివాహం జరిగింది. నరేష్ ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు.

అర్హులందరికీ ఆరు గ్యారంటీలు అందజేస్తాం

- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



తుర్కపల్లి : గ్రామ సభలో మాట్లాడుతున్న బీర్ల అయిలయ్య



రామన్నపేట : దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

తుర్కపల్లి : ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రజలందరికీ అందజేస్తామని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దతండా, రుస్తాపూర్ గ్రామాల్లో శుక్రవారం ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజ పాలనను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి శ్యామ్‌సుందర్, తహసీల్దార్ దేశ్యానాయక్, ఎంపీడీఓ ఉమాదేవి, సర్పంచ్‌లు మంజుల మహేందర్, వంకరి లావణ్యప్రసాద్, ఎంపీటీసీ మోహన్‌బాబునాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శంకర్‌నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్‌రెడ్డి, రాజారాంనాయక్, వెంకటేశం, బూడిద రాములు, పట్టునాయక్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: ఆరు గ్యారంటీలను వినియోగించుకోవాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని 4వ వార్డులో నిర్వహించిన ప్రజా పాలన సభలో శుక్రవారం ఆయన పాల్గొన్నారు. అదేవిధంగా 4, 6, 10వ వార్డుల్లో ప్రజాపాలన నిర్వహించారు. ఆయా కార్యక్రమా ల్లో స్పెషల్ ఆఫీసర్ నాగలక్ష్మీ, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధా, వైస్ చైర్మన్ కాటంరాజు, మున్సిపల్ కమిషనర్ అజయ్‌కుమార్‌రెడ్డి, కౌన్సిలర్లు సీస విజయలక్ష్మీ, బిట్టు సరోజ, ఆవుల మమత, బూడిద సురేందర్, ముక్కెర్ల మల్లేష్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కాటబత్తిని ఆంజనేయులు పాల్గొన్నారు.

రామాజీపేట గ్రామంలో..

యాదగిరిగుట్ట రూరల్: కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజల వద్దకే అధికారులు వచ్చి సంక్షేమ పథకాలను అందజేస్తారని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని రామాజీపేట గ్రామంలో నిర్వహించిన ప్రజా పాల న గ్రామ సభల్లో ఆయన పాల్గొని మాట్లాడా రు. కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, ఎంపీడీఓ ప్రభాకర్ రెడ్డి, ఎమ్మార్వో వెంకటేశ్వర్లు, ఆర్ఐ విజయసింహారెడ్డి, బాలరాజ్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు కుండె సిద్దులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీ స్కీంలు అమలు చేస్తామని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని పల్లెర్ల, పల్లెపహాడ్‌లో ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. పల్లెర్లలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాజారామ్, ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, సర్పంచ్‌లు నాయిని నర్సింహారెడ్డి, సుబ్బురు వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు సోలిపురం మల్లారెడ్డి, బండ హంసమ్మ, ఎంపీడీఓ ఎండీ నిరంజన్ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

రాజాపేట : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని రఘునాథపురం, రాజాపేట గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. రఘునాథపురం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో అయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలమణి సర్పంచ్‌లు ఈశ్వరమ్మ, శ్రవణ్, ఎంపీటీసీ రేణుక, మండల ప్రత్యేక అధికారి అనూరాధ, తహసీల్దార్ దామోదర్, ఎంపీడీఓ జ్ఞానప్రకాష్, ఎంపీఓ దినాకర్, మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్, పెంటయ్య గౌడ్, రాంజీనాయక్, రమేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ప్రజాపాలన

భువనగిరి : పట్టణంలో 10, 26 వార్డులతో పాటు హన్మాన్‌వాడ, రాయగిరిలో శుక్రవారం ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అభయహస్తం ఐదు గ్యారంటీల కోసం దరఖాస్తుల స్వీకరించారు. హౌసింగ్‌బోర్డు కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఆర్డీఓ అమరేందర్ ప్రారంభించారు. కార్యక్రమాల్లో డీఆర్‌డీఓ నాగిరెడ్డి, చైర్మన్ ఆంజనేయులు, కమిషనర్ నాగిరెడ్డి, కౌన్సిలర్ ప్రమోద్‌కుమార్, పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : మండలంలోని చందుపట్ల, వీరవెల్లి, ముస్తాలపల్లి గ్రామాల్లో శుక్రవారం ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జెడ్పీటీసీ సుబ్బురు బీరు మల్లయ్య, సర్పంచ్‌లు చిన్నం పాండు, తంగెలపల్లి కల్పనా శ్రీనివాస చారి, గంటపాక యాదగిరి, ఎంపీటీసీలు బొక్క కొండల్ రెడ్డి, కంచి లలిత మల్లయ్య, జెడ్పీ డిప్యూటీ సీఈఓ శ్రీనివాస్ రావు, ఎంపీడీఓ నరేందర్ రెడ్డి, తహసీల్దార్ అంజిరెడ్డి పాల్గొన్నారు.



మోత్కూరు : దరఖాస్తుదారులతో ఎమ్మెల్యే మందుల సామేల్



చౌటుప్పల్: తంగడపల్లిలో దరఖాస్తు స్వీకరిస్తున్న ఆర్డీఓ, మున్సిపల్ చైర్మన్



భువనగిరి : దరఖాస్తులు స్వీకరిస్తున్న ఆర్డీఓ అమరేందర్, ప్రజాప్రతినిధులు

చౌటుప్పల్ : మండలంలోని ధర్మోజిగూడెం, ఆరెగూడెం, మసీదుగూడెం, పెద్దకొండూరు గ్రామాల్లో శుక్రవారం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అభయహస్తం గ్యారంటీల దరఖాస్తులను స్వీకరించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి, మండల ప్రత్యేకాధికారి శ్రీలక్ష్మి, తహసీల్దార్ హరికృష్ణ, ఎంపీడీఓ సందీప్‌కుమార్, ఏఓ ముత్యాల నాగరాజు, సర్పంచ్‌లు కాయితి రమేష్, వాకిటి భూలక్ష్మమ్మభూపాల్ రెడ్డి, మునగాల ప్రభాకర్‌రెడ్డి, చిన్నం లావణ్యమల్లేష్, ఎంపీటీసీలు మునగాల రాజేశ్వరితిరుపతిరెడ్డి, బద్దం కొండల్‌రెడ్డి, జెల్ల ఈశ్వరమ్మవెంకటేశం, ఏఆర్ఐ బానాల రాంరెడ్డి పాల్గొన్నారు.

మున్సిపాలిటీ పరిధిలో..

మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలో ప్రజా పాలన గ్రామ సభలు జరిగాయి. 4, 5, 6, 15వ వార్డుల్లో ప్రజలు వివిధ పథకాల కోసం అధికారులకు దరఖాస్తులు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఆర్డీఓ జగన్నాథరావు, మున్సిపల్ కమీషనర్ సోలిపురం భాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్లు అంతటి విజయలక్ష్మిబాలరాజు, పోలోజు వనజఅనిల్‌కుమార్, ఆలె నాగరాజు, ఉబ్బు వరమ్మవెంకటయ్య పాల్గొన్నారు.

వలిగొండ : అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయని అదనపు కలెక్టర్ వీరా రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని టేకులసోమారం, లోతుకుంట, లింగరాజుపల్లి, పహిల్వాన్‌పురం, వెంకటాపురం గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముద్దాపురం, టేకులసోమారం గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో మండల ప్రత్యేకాధికారి శేఖర్ రెడ్డి, ఎంపీడీఓ గీతా రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఏపీఓ కేదారీశ్వర్, ఆర్ఐలు మనోహర్, కర్ణాకర్ రెడ్డి, చేగూరి మల్లేశం పాల్గొన్నారు.

అడ్డగూడూరు : ప్రజా పాలన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని స్పెషల్ ఆఫీసర్ కిష్టయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బొడ్డుగూడెం, అజీంపేట, చిన్నపడిశాల, జానకీపూరం గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ దర్శనాల అంజయ్య, జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి, సర్పంచ్‌లు ప్రవళిక, వెంపల రజిత, కొప్పుల సోమిరెడ్డి, ఎంపీడీఓ చంద్రమౌళి, తహసీల్దార్ శేషగిరిరావు, ఏఎస్ఐ శేషగిరి రావు, పోలబోయిన లింగయ్య యాదవ్, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

భూదాన్‌పోచంపల్లి : ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపాలిటీ ప్రత్యేకాధికారి ఏడీఏ భూక్యా దేవ్‌సింగ్, మున్సిపల్ కమిషనర్ కె. నర్సింహా రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని 9వ వార్డు, 1వ వార్డులో ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు భోగ భానుమతివిష్ణు, దారెడ్డి మంజుల వేణురెడ్డి, కోఆప్షన్‌సభ్యులు జల్ది నర్సింహ, సుల్తాన్‌షరీఫ్, చౌటుప్పల్ సీఐ మహేశ్, సూపరిండెంట్ సైదిరెడ్డి, రాజేశ్, పాల్గొన్నారు. అలాగే దేశ్‌ముఖి, పిలాయిపల్లి, ఇంద్రియాల గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఎంపీపీ మాద్గుల ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, వైఎస్ ఎంపీపీ పాక వెంకటేశ్, ఎంపీడీఓ బాలశంకర్, సర్పంచ్‌లు దుర్గం స్వప్న నరేశ్, అందెల హరీష్, దొడ్డి అలివేలు, ఎంపీటీసీలు చిల్లర జంగయ్య, బందారపు సుమలత లక్ష్మణ్, యాదగిరి, ఉపసర్పంచ్‌లు మాధురి మశ్చేందర్, పడాల సతీష్‌చారి, ఉడుతల సాయి పాల్గొన్నారు.

బీబీనగర్ మండలంలో..

బీబీనగర్: మండలంలోని బీబీనగర్, జియాపల్లి, జియాపల్లితండా, బ్రాహ్మణపల్లి, లక్ష్మీదేవిగూడెం గ్రామాల్లో శుక్రవారం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుధాకర్‌గౌడ్, జెడ్పీటీసీ ప్రణీతాపింగళ్‌రెడ్డి, సర్పంచ్‌లు భాగ్యలక్ష్మీశ్రీనివాస్, సత్తిరెడ్డి, ఎంపీటీసీలు నరేందర్‌రెడ్డి, సత్యమణి, తహసీల్దార్ శ్రీధర్, ఎంపీడీఓ శ్రీవాణి, ఏపీఎం శ్రీనివాస్, ఎంపీఓ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి దరఖాస్తును స్వీకరించాలి

సంస్థాన్ నారాయణపురం: ప్రజా పాలన కార్యక్రమాన్ని వచ్చే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. సంస్థాన్ నారాయణపురం, పుట్టపాక గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో నియోజకవర్గ ప్రజా పాలన ప్రత్యేకధికారి పద్మజారాణి, ఎంపీపీ గుత్త ఉమాదేవి, మండల ప్రత్యేకాధికారులు జైపాల్‌రెడ్డి, మాన్యనాయక్, తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీఓ రాములు, సర్పంచ్‌లు సికిలమెట్ల శ్రీహరి, సామాల భాస్కర్, గ్రామా కార్యదర్శులు సత్యం, నరేష్ పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీ స్కీంల అమలు కోసమే ప్రజా పాలన : ఎమ్మెల్యే మందుల సామేల్

మోత్కూరు : ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ స్కీంల కోసమే ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండలంలోని ముశిపట్ల గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రజల వద్దకు పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. సర్పంచ్ పైళ్ల విజయ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ మాన్యానాయక్, మండల స్పెషల్ ఆఫీసర్ పి.యాదయ్య, తహసీల్దార్ డి.రాంప్రసాద్, ఎంపీడీఓ పోరెడ్డి మనోహర్ రెడ్డి, వైస్ ఎంపీపీ బుషిపాక లక్ష్మి పాల్గొన్నారు.

మోటకొండూర్ మండలంలో..

మోటకొండూర్: మండలంలోని ముత్తిరెడ్డిగూడెం, ఇక్కుర్తి గ్రామాల్లో శుక్రవారం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అభయహస్తం గ్యారంటీల దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డీసీఓ శ్రీనివాసరావు, తహసీల్దార్ శాంతిలాల్, ఎంపీడీఓ వీరస్వామి, సర్పంచ్‌లు చామకూర అమరేందర్ రెడ్డి, ఆడెపు విజయ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడుసంజీవరెడ్డి, ఆర్ఐ నరేష్, ఎంపీఓ కిషన్, జహంగీర్, వెంకటేశం, శశిధర్‌రెడ్డి, మల్లేష్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం మండలంలో..

బొమ్మలరామారం : మండలంలోని తిర్మలగిరి,మాచన్ పల్లి, రామస్వామి తండా, వాలు తండాల్లో శుక్రవారం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా గ్రౌండ్ వాటర్ డీడీ, మండల నోడల్ అధికారి జ్యోతి కుమార్, ఎంపీడీఓ సరిత, తహసీల్దారు శ్రీనివాసరావు,ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి,డీటీ రామానుజచార్యులు, ఎంఆర్ఐ వెంకట్ రెడ్డి, విజయరామరావు,ఆయా గ్రామాల సర్పంచ్‌లు నూనవత్ అశోక్ నాయక్, లక్ష్మమ్మ,కుమార్ నాయక్, కార్యదర్శులు జనగాం శేఖర్ గౌడ్, అవనీతా రెడ్డి,భాను, స్వప్న పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ అందాలి : ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట : అర్హులందరికీ ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు పనిచేయాలని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శుక్రవారం సిరిపురంలో జరిగిన ప్రజాపాలన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం రూ 5లక్షలతో వేసే సీసీరోడ్డు పనులకు, రూ 4.73లక్షలతో నిర్మించనున్న అండర్‌డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. నూతనంగా నిర్మించిన కాంగ్రెస్‌పార్టీ దిమ్మెను ఆవిష్కరించి జెండా ఎగుర వేశారు. జిల్లా పరిశీలకురాలు రమణి వెల్లంకి ప్రజాపాలన కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆయా కార్యక్రమంలో జెడ్పీటీసీ పున్న లక్ష్మీజగన్మోహన్ సర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు, ఎంపీటీసీలు తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, ఎర్రోళ్ల లక్ష్మమ్మ, రమేష్, ఉపసర్పంచ్‌లు దాసిరెడ్డి శ్రవన్‌కుమార్, రవ్వ అనసూయ తహసీల్దార్ సి.లాల్‌బహదూర్, ఎంపీడీఓ జి.జలేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, నర్సిరెడ్డి, పున్న జగన్మోహన్, ప్రభాకర్, పున్న రమేష్ పాల్గొన్నారు.

గుండాల మండలంలో..

గుండాల : మండలంలోని రామారం, కొమ్మాయిపల్లి, గంగాపురం, మరిపడిగ గ్రామాల్లో శుక్రవారం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. రామారం గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమాన్ని అడిషనల్ డీసీపీ ఆనంక్‌జయకుమార్ తనిఖీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ తాండ్ర అమరావతి, బబ్బూరి గాయత్రి, విజితారమేష్‌రెడ్డి, దుంపల శ్రీనివాస్, దార సైదులు, మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వరరావు, తహసీల్దార్ జలకుమారి, ఎంపీడీఓ జి.శ్రీనివాసులు, ఎంపీఓ పైళ్ల జనార్దన్‌రెడ్డి, ఆర్ఐ శేఖర్, ఎస్ఐ యాకన్న, పీఆర్ఏఈ దామోదర్, ఐబీఏఈ పరమేశ్వర్, ఏఓ లావణ్య, ఉప సర్పంచ్ మంజుల, విద్యుత్ ఏఈ శశిధర్‌నాయక్ పలువురు ప్రజాప్రనిధులు తదితరులు పాల్గొన్నారు.



గుండాల : దరఖాస్తుల స్వీకరణను పరిశీలిస్తున్న అడిషనల్ డీసీపీ



భూదాన్‌పోచంపల్లి : దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు



సంస్థాన్‌నారాయణపురం : దరఖాస్తులను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ వీరా రెడ్డి



మోటకొండూర్: గ్రామ సభలో మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు

దరఖాస్తులు విక్రయిస్తే చర్యలు

భువనగిరి టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ స్కీంలకు సంబంధించి దరఖాస్తులను ఉచితంగా అందజేస్తున్నామని, జిరాక్స్ సెంటర్ల నిర్వాహకులు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని భువనగిరి మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. దరఖాస్తు పత్రాలు అందని వారు ఆందోళన చెందవద్దని, మున్సిపల్ సిబ్బంది ఇంటింటికి వచ్చి అందజేస్తారని పేర్కొన్నారు. జిరాక్స్ సెంటర్లలో తీసుకోవద్దన్నారు. ఎవరైనా విక్రయిస్తే అధికారుల దృష్టికి తేవాలని కోరారు.

బ్యాగులు, షూ పంపిణీ

చౌటుప్పల్ : మండల పరిధిలోని పీపల్‌పహాడ్ గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో శుక్రవారం స్కూల్ బ్యాగులు, షూ అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చీరిక రాణిరంగారెడ్డి, దివీస్ ప్రతినిధులు వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటా : మాజీ ఎమ్మెల్యే సునీత



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

యాదగిరిగుట్ట: ఆలేరు నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన యాదగిరిగుట్ట పట్టణ, మండల కమిటీ ముఖ్య నాయకుల సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాజకీయాల్లో గెలుపు, ఓటములు సహజమన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ కోసం పని చేసిన ప్రతి కార్యకర్తకు, నాయకుడికి కృతజ్ఞలు తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిగా ఎవరిని బరిలో నిలిపిన వారి గెలుపు కోసం పని చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. పార్టీ నాయకులు మనోధైర్యంతో ముందుకు సాగాలన్నారు. సమావేశంలో జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, మండల, పట్టణ అధ్యక్షులు కర్రె వెంకటయ్య, పెలిమెల్లి శ్రీధర్‌గౌడ్, సెక్రటరీ జనరల్ కసావు శ్రీనివాస్‌గౌడ్, పాపట్ల నరహరి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గొట్టిపర్తి బాలరాజుగౌడ్, వైస్ చైర్మన్ కాటంరాజు, కౌన్సిలర్లు బూడిద సురేందర్, ఆవుల మమత, మహిళా విభాగం అధ్యక్షురాలు అన్నం దాసు సుజాత, వర్కింగ్ ప్రెసిడెంట్ క్లెం స్వాతి, మాజీ అధ్యక్షురాలు ముక్కెర్ల అండాలు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పాల్గొన్నారు.

ప్రజల్లో ఆదరణ చూసి ఓర్వలేకనే విమర్శలు

తుర్కపల్లి : ప్రజల్లో తనకున్న ఆదరణ చూసి ఓర్వలేకనే కొందరు తనపై విమర్శలు చేస్తున్నారని తుర్కపల్లి మండలంలోని నాగాయపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కోమటిరెడ్డి భాస్కర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తుర్కపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చిన్నలక్ష్మాపూర్‌కు చెందిన మోత్కుపల్లి లలిత తన భూములు, గ్రామంలోని దళితుల భూములు కబ్జా చేస్తున్నానని సోషల్ మీడియాలో పోస్టు చేయడం బాధాకరమన్నారు. మోత్కుపల్లి రఘు అనే వ్యక్తి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రజాప్రతినిధులను, సామాన్య ప్రజలను బెదరిస్తున్నాడని ఆరోపించారు. తాను తప్పు చేసినట్లు నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధమన్నారు. ఆయన వెంట దుబాల క్రిష్ణ రెడ్డి, చిన్ననాయక్, వార్డు మెంబర్ నరేశ్‌నాయక్, భాస్కర్, మహిపాల్‌రెడ్డి, నరేందర్, నరేశ్ ఉన్నారు.

దరఖాస్తుల స్వీకరణ గడువు పెంచాలి

బొమ్మలరామారం : ప్రభుత్వం చేపట్టిన గ్యారంటీ పథకాల దరఖాస్తు స్వీకరణ గడువు పెంచాలని సీపీఎం మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరసనలో ఆయన పాల్గొని మాట్లాడారు. దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ లేదా నెల రోజుల గడువు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండల అధ్యక్షుడు సల్లా భిక్షపతి, కేంసారం ఉపేందర్, మేకల సత్యనారయణ, బంగారు మల్లయ్య, లక్ష్మణ్, సత్య సునాలి బాల్య, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా

యాదగిరిగుట్ట రూరల్: గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. శుక్రవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఫ్రెండ్లీ ప్రభుత్వం అన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అనంతరం ముంపునకు గురవుతున్న లప్పానాయక్ తండా గ్రామానికి ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇవ్వాలని, మిగిలిన నష్ట పరిహారాన్ని చెల్లించాలని ఆ గ్రామ సర్పంచ్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, ఎంపీడీఓ ప్రభాకర్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీర్ల అయిలయ్య

మంత్రి పొన్నం ప్రభాకర్‌ని కలిసిన పల్లె శ్రీనివాస్‌గౌడ్



మంత్రిని సన్మానిస్తున్న పల్లె శ్రీనివాస్ గౌడ్

ఆలేరురూరల్ : మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ కో కన్వీనర్ పల్లె శ్రీనివాస్‌గౌడ్ శుక్రవారం హైదరాబాద్‌లోని తన చాంబర్‌లో కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

బస్సు ఢీకొని ఇద్దరికి గాయాలు

భువనగిరి క్రైం : మోటారు సైకిల్‌వాహనాన్ని బస్సు ఢీకొట్టడంతో ఇద్దరికి గాయాలైన సంఘటన నల్లగొండ రోడ్డు బైపాస్ హెచ్‌పీ పెట్రోల్ బంక్ వద్ద శుక్రవారం జరిగింది. వివరాల ప్రకారం... భువనగిరి పట్టణానికి చెందిన ముఖేశ్‌కుమార్, రంజన్‌కుమార్‌లు ఏజీఐ గ్యాస్ కంపెనీకి మోటారు సైకిల్‌పై వెళ్తుండగా పెట్రోల్‌బంక్ వద్ద ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స అందించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పట్టణ పోలీసులు తెలిపారు.

అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. . శుక్రవారం మోత్కూరు మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోత్కూరులోని పెద్ద చెరువు కట్ట వద్ద అమర వీరుల స్మారక భవనం నిర్మిస్తానని తెలిపారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్, వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, పబ్లిక్ హెల్త్ డీఈ మనోహర, ఏఈ సురేష్, మేనేజర్ ప్రభాకర్, ట్రాన్స్‌కో ఏఈ హుస్సేన్, కౌన్సిలర్లు పురుగుల వెంకన్న, కారుపోతుల శిరీష, ఎర్రబెల్లి మల్లమ్మ, లెంకల సుజాత, గుర్రం కవిత, దబ్బెటి విజయ, మలిపెద్ది రజిత, కుమారస్వామి, వనం స్వామి, కోఆప్షన్ సభ్యులు పోలినేని ఆనందమ్మ, గనగాని నర్సింహ, రజియాభేగం తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మందుల సామేల్

అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి

రామన్నపేట : అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శుక్రవారం ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేయడం జరుగుతుందన్నారు. గతంలో 15వ ఆర్థికసంఘం నిధులు కేటాయింపు, తీర్మానాలు ఖర్చులను తెలపాలని, కోరం పేరుతో నిధులను కొందరు సభ్యులకే కేటాయించారనీ ఎంపీటీసీలు ఎండీ రెహాన్, బడుగు రమేష్, మదూరు జ్యోతీ, ఎర్రోళ్ల లక్ష్మమ్మ, పూస బాలమణి ఎంపీడీఓ, ఎంపీపీతో వాగ్వాదం చేశారు. లెక్కలు చెప్పేవరకు సభ నుంచి కదిలేది లేదని అక్కడే కూర్చున్నారు. గ్రామపంచాయతీ పాస్‌వర్డ్‌ను మండల పరిషత్ అధికారులు తీసుకుని విలువైన భూములకు అక్రమ ధ్రువీకరణ పత్రాలు, నిర్మాణాలకు అనుమతులు ఇచ్చారని, గ్రామ పంచాయతీ స్థలంలో కమ్యునిటీ హాళ్లకు ఎలా శంకుస్థాపన చేస్తారని నిలదీశారు. సమావేశంలో జెడ్పీటీసీ పున్న లక్ష్మీ, తహసీల్దార్ లాల్‌బహదూర్, ఎంపీడీఓ జి.జలేందర్‌రెడ్డి, ఎంపీఓ అంజిరెడ్డి, వైస్‌ఎంపీపీ నాగటి ఉపేందర్, ఎంపీటీసీలు గొరిగె నర్సింహ, ఎండీ రెహాన్, వనం హర్షిని, బడుగు రమేష్, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, ఎర్రోళ్ల లక్ష్మమ్మ, పూస బాలమణి, మదూరి జ్యోతి, గాదె పారిజాత, ఏనుగు పుష్ప, దోమల సతీష్, వేమవరపు సుధీర్‌బాబు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



రామన్నపేట : సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

హామీలు అమలు చేయాలి

భువనగిరిటౌన్ : ఎన్నికల సమయంలో దివ్యాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వికలాంగులు హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ అన్నారు. శుక్రవారం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కమిటీ సమావేశం జిల్లా మహిళా కన్వీనర్ కొత్త లలిత అధ్యక్షతన నిర్వహించారు. దివ్యాంగుల హక్కుల సాధన కోసం వేదిక ఆధ్వర్యంలో నిరంతరం పోరాడాతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బొల్లెపల్లి స్వామి జిల్లా నాయకులు బి పార్వతి ఆలేరు నియోజకవర్గ అధ్యక్షులు దాసు జిల్లా నాయకులు రంగ సంతోష్ చేతి రెడ్డి ఉపేందర్ రెడ్డి నాగు నరసింహ తదితరులు పాల్గొన్నారు.